https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 సోమవారం అక్టోబర్ 16-2023 https://vijayamdaily.com



# ఖమ్మం బీఆర్ఎస్‌లో భారీ కుదుపు..

## గూలాబీకి గుడ్ బై చెప్పిన బాలాసాని



నిలువెత్తు సముద్రం ఉప్పెన వచ్చే ముందు నిశబ్ధం పాటిస్తుందని అన్నట్లుగా ఇప్పటి వరకు నిశబ్ధంగా ఉన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఒక్క సారిగా ఉప్పెన వలే ఎగిసిపడింది.. బీఆర్ఎస్ పార్టీని దడదడలాడించింది.. ఎవరు ఊహించని విధంగా అపరేషన్ అకర్ష్ కు తెరలేపింది.. బీఆర్ఎస్ గూటిలోని ప్రధాన నేతలకు గ్యాలమేసిన కాంగ్రెస్ అగ్రనేతలు.. వారిని కాంగ్రెస్ బాటకు పయనమైయ్యే విధంగా చేస్తూ ఆ పార్టీ నేతలను ఉలిక్కిపడే విధంగా చేసింది.. ఇద్దరు అగ్రనేతలు తలుసుకుంటే ఎలా ఉంటుందో మచ్చుకు చూపించినట్లైంది.. అసలేం జరిగిందంటే..?

- అదే బాటలో ఖమ్మం కార్పోరేటర్లు
- బాలసానిని కలిసిన తుమ్మల,పొంగులేటి
- కార్పోరేటర్లతో భేటి..? రాజీనామా దిశగా ముఖ్యనాయకులు
- పార్టీలో చేరాలని ఆహ్వానించిన తుమ్మల,పొంగులేటి



2లో..

# కాంగ్రెస్‌తో షర్మిళ దోస్త్ కటీఫ్..



- నాలుగు నెలలు వేచి చూసిన స్పందించని కాంగ్రెస్
- ఆగ్రహించిన వైఎస్ షర్మిళ
- 'పాలేరు' నుంచి బరిలోకి
- జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన
- అతి త్వరలోనే షెడ్యూల్ ఖారారు

7లో..

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్.షర్మిళ ఒంటరివారైయ్యారు.. కాంగ్రెస్ తో దోస్తి కోసం పావులు కదిపిన షర్మిళ ప్రయోగం విఫలమైంది.. కాంగ్రెస్ తో షర్మిళ దోస్తి కటీఫ్ అయ్యింది.. ఆమె పార్టీ విలీనం ప్రక్రీయ ముగిసింది.. దీంతో వైఎస్ షర్మిళ అండ్ టీమ్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బరిలో ఉండేందుకు సిద్దమైయ్యారు. పాలేరు నియోజకవర్గం నుంచి వైఎస్ షర్మిళ పోటీ చేయాలని నిర్ణయించగా, ఆమె తల్లి విజయమ్మ హైదరాబాద్ సిటి నుంచి, ఆమె భర్త అనిల్ మరో నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని నిర్ణయించారు. దీంతో 119 నియోజకవర్గాల్లో అభ్యర్థులను నియమించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# మధిరకు మరో(4)సారి భట్టి

- భద్రాచలం నుంచి పోడెం వీరయ్యకు అవకాశం
- మొదటి జాబితాలో ఇద్దరి పేర్లను ప్రకటించిన ఏఐసీసీ
- పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం పై సస్పెన్షన్..?
- ఈనెల 17న రెండవ జాబితా..?



2లో..

# పల్లె బాటలో నాయకులు..

- ఓటు నొక్కేందుకు సరికొత్త అవుతారాలు
- ఎన్నికల వేళ ప్రజలపై చూపిస్తున్న ప్రేమానురాగాలు
- జనాల్లో పథకాలు నాటుకునేలా జోరుగా ప్రయత్నాలు
- పక్క పార్టీ నాయకులను దొంగలా చిత్రీకరించే జూట మాటలు
- మీరే నా బలం,బలగం అంటూ ఘాటైన వ్యాఖ్యలు
- ఇవన్నీ నక్క వినయాలే అంటున్న ఓటర్లు
- భద్రాచలం నియోజకవర్గంలో ఆసక్తి కరంగా గెలుపు ఓటములు

7లో..

# ఖమ్మం బీఆర్ఎస్‌లో భారీ కుదుపు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీలో భారీ కుదుపు.. ఎవరు ఊహించని షాక్ తగిలింది.. ఎన్నికలు గడువు సమీపిస్తున్న తరుణంలో హోరాహోరీగా సాగుతున్న పోరులో దూకుడు పెంచి ఎదురులేదని చెప్పుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి కాంగ్రెస్ పార్టీ సంకెళ్లేపనిలో పడింది.. ఆ పార్టీ కీలక నేతలపై గురిపెట్టిన కాంగ్రెస్ పార్టీ అపరేషన్ అకర్ష్ కు తెరలేపింది.. బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలను లాక్కునే పనిలో పడిన కాంగ్రెస్ నేతలు ఆ పార్టీకి ఊహించని షాక్ ఇచ్చారు.దీంతో బీఆర్ఎస్ పార్టీ కీలక నేతలు రాజీనామా బాట పట్టారు.. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకులు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ, ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇద్దరు కలిసి ఖమ్మంలో అపరేషన్ అకర్ష్ కు తెరలేపడంతో బీఆర్ఎస్ నేతలు క్యూ కట్టారు.. ఆ పార్టీ కీలక నేత మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారు. అంతేకాకుండా ఖమ్మం నగరంలోని బీఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు ఆ పార్టీకి రాజీనామా చేశారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత సన్నిహితులుగా మెలిగే కార్పోరేటర్లు కమర్తపు మురళీ, చావా నారాయణ, రావూరి సైదాబాబులతో పాటు మరికొంత మంది కార్పోరేటర్లు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అలాగే గంథ్రాలయ మాజీ చైర్మన్ పార్టీని వీడినట్లు తెలుస్తోంది. వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గంలో అత్యంత కీలక నాయకుడు బీఆర్ఎస్ పార్టీ మొదటి అభ్యర్థి, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆర్ జేసీ క్రిష్ణ కూడా పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వీరందర్ని తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రహస్యంగా కలిసినట్లు సమాచారం. ఇప్పటికే బాలసాని లక్ష్మినారాయణ, కార్పోరేటర్లు మురళీ, నారాయణ, సైదాబాబులను కలిసిన తుమ్మల, పొంగులేటి వారితో కలిసి ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. పార్టీ వీడుతున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు వచ్చి విలేకర్ల సమావేశం నిర్వహించి మరీ బీఆర్ఎస్ నేతపై విరుచకపడ్డారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకత్వం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే జరగాల్సిన డ్యామేజ్ చేసిన కాంగ్రెస్ నేతలు మరోసారి తమ ప్రతాపాన్ని చూపించారు. మాతో పెట్టుకుంటే ఇలాగే ఉంటుందని చెప్పకనే చెప్పారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నాయకులు కూడా దీనికి బదులిస్తామని, కచ్చితంగా రిటన్ గిఫ్ట్ ఇస్తామని సవాల్ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది..

### బాలసాని రాజీనామా..

మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఖమ్మంలో పదికి పది స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో అడుగులేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చారు. తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఎందుకు రాజీనామా చేశానో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ కు ఇటీవలే చెప్పానని రాజీనామా లేఖలో ప్రకటించారు. పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని తెల్చి చెప్పారు. ఇదిలా ఉంటే బాలసానిని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి బుజ్జగించే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ లో ఉన్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, గాయత్రి రవి పోన్లో బాలసానితో మాట్లాడారు. నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. సీఎం కేసీఆర్ ను కల్పించి అని విషయాలపై చర్చిస్తామని హామినిచ్చారు. అయినప్పటికి తను నిర్ణయం తీసుకున్నానని, తీసుకున్న నిర్ణయానికి వెనక్కు వచ్చేది లేదని బాలసాని వారి రిక్వస్ట్ ను రిజక్ట్ చేశారు.

### బాలసాని ఇంటికి తుమ్మల, పొంగులేటి


మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ ఇంటికి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేరుగా వెల్లి కలిశారు. ఢిల్లీలో ఉన్న ఆ ఇద్దరు నేతలు నేరుగా ప్రత్యేక విమానంలో వచ్చి ఎవరు ఊహించకుండానే తమ ఇంటికి చేరుకుని బాలసానితో చర్చించారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని, కచ్చితంగా తగిన ప్రాధాన్యత ఉంటుందని తెల్చి చెప్పారు. దీంతో బాలసాని పార్టీలో చేరేందుకు అంగీకరించారు.

### బీఆర్ఎస్ కార్పోరేటర్లతో భేటి

ఖమ్మం కార్పోరేటర్లు, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అత్యంత సన్నిహితులు కమర్తపు మురళీ, చావా నారాయణరావు, సైదారావులతో పాటు మరో కొంత మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ నేతలు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బాలసాని లక్ష్మినారాయణ, కీలక నాయకులు భేటి అయ్యారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామినిచ్చారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మక్కువ చూపిన ఆ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అలాగే ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లను కూడా తుమ్మల, పొంగులేటి భేటి అయినట్లుగా తెలుస్తోంది. వారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు అంగీకరించినట్లు సమాచారం. వీరందరు ఏఐసీసీ అగ్రనేతల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. సోమవారం వీరందరు పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# మధిరకు మరో(4)సారి భట్టి

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**



తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల మొదటి జాబితాను ఏఐసీసీ అధికారికంగా ప్రకటించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ.వేణుగోపాల్ 55 మందితో కూడిన తొలి జాబితాను ఆదివారం ఉదయం 10గంటలకు విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 119 స్థానాలకు గాను 55 స్థానాలను మొదటి జాబితాలో విడుదల చేసిన అదిష్టానం, ఈనెల 17న రెండవ జాబితాను, 22న మూడవ జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిసింది. అయితే మొదటి జాబితాలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పోడెం వీరయ్యకు అవకాశం కల్పించారు. ఇప్పుడు వారు ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గానికి భట్టి విక్రమార్కను, భద్రాచలం నియోజకవర్గానికి పోడెం వీరయ్యను అభ్యర్థులుగా ఏఐసీసీ ప్రకటించింది. మరో ఐదు నియోజకవర్గాలను ఈనెల 17న, రెండు నియోజకవర్గాలను 22న ప్రకటించే అవకాశం ఉంది. కొత్తగూడెం నియోజకవర్గాన్ని సీపీఐ పార్టీకి అంకితం చేసిన కాంగ్రెస్, మిగిలిన నియోజకవర్గాలను మూడు విడతలుగా ప్రకటించే అవకాశం ఉంది.

### భట్టికి నాల్గొవ సారి అవకాశం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క వరసగా నాల్గోవ సారి మధిర నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలవనున్నారు. 2006లో ప్రజాప్రతినిధుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఆ తరువాత 2009లో మధిర నియోజకవర్గానికి తొలిసారిగా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. అప్పుడు వైఎస్ఆర్ మంత్రివర్గంలో అసెంబ్లీ డిప్యూటి స్పీకర్ గా నియమితులైయ్యారు. మొదటి సారి విజయం సాధించిన భట్టి విక్రమార్కకు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా నియమించడం అనాటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కే సాధ్యమైంది. అనంతరం 2014, 2018లో మధిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించారు. సీఎల్పీ నేత గా నియమించగా, ప్రస్తుతం ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2023లో మరోసారి మధిర నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించింది. ఇప్పటి వరకు ఓటమి చూడని నాయకుడిగా ఎదుగుతున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నాల్గొవ సారి ఎమ్మెల్యేగా విజయం సాధించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలా ఉండగా మధిర అభ్యర్థిగా మొదటి జాబితాలో పేరు రావడంతో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంపిణి చేసుకున్నారు. భట్టి విజయం కోసం ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మరో వైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సతిమణి నందిని గ్రామగ్రామాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. భర్త విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

### రెండవ సారి భద్రాచలం నుంచి పోడెం

భద్రాచలం ఎమ్మెల్యే, పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు పోడెం వీరయ్య మరో సారి భద్రాచలం నుంచి పోటీ చేసే అవకాశం వచ్చింది. ఏఐసీసీ విడుదల చేసిన తొలిజాబితాలో భద్రాచలం నుంచి పోడెం వీరయ్య పేరును అదిష్టానం ప్రకటించింది. ఒక వైపు సీపీఎం పార్టీ నాయకులు భద్రాచలం సీటు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తుండగా ఇంతలో ఆ సీటును పోడెం వీరయ్యకు కేటాయించడం గమనర్హం. దీంతో భద్రాచలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఇదిలా ఉంటే పోడెం వీరయ్య ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరోవ సారి పోటీ చేసి తన భవిష్యత్ ను తెల్చుకోనున్నారు. 1999లో తొలిసారిగా ములుగు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యే గా విజయం సాధించిన పోడెం వీరయ్య, ఆ తరువాత 2004లో మరోసారి విజయం సాధించారు. 2009, 2014లో ములుగు జిల్లా నుంచి పోటీ చేసి టీడీపీ అభ్యర్థుల చేతిలో ఓటమిపాలైయ్యారు. ఆ తరువాత 2018లో భద్రాచలం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. వరసగా రెండు సార్లు గెలిచి, మరో రెండు సార్లు వరసగా ఓటమి చెందిన పోడెం వీరయ్య, ప్రస్తుతం వరసగా రెండవ సారి పోటీ చేయనున్నారు. ఆయన జాతకం ప్రకారం వరసగా రెండవ సారి మరోసారి విజయం సాధిస్తారని భద్రాచలంలో ప్రజలు చెబుతున్నారు.

### జనరల్ స్థానాలపై సస్పెన్స్..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనరల్ స్థానాలైన పాలేరు, ఖమ్మం, కొత్తగూడెం నియోజకవర్గాలను మొదటి విడతలోనే అభ్యర్థుల పేర్లు వస్తాయని అందరు భావించారు. కానీ ఎంతో ప్రాధాన్యత కల్గిన ఈ మూడు నియోజకవర్గాల పేర్లను మొదటి విడతలో విడుదల చేయకపోవడంతో సస్పెన్స్ క్రియెట్ అయ్యింది. పాలేరు నియోజకవర్గాన్ని ఒక వైపు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మరో వైపు తుమ్మల నాగేశ్వరరావు కోరుతుండగా, ఇంకో వైపు వైఎస్ షర్మిళ, సీపీఎం పార్టీ పాలేరు పై గురి పెట్టారు. అంతే కాకుండా కొత్తగూడెం నియోజకవర్గాన్ని సీపీఐ కావాలని పట్టుబడుతుండగా, మరో వైపు యడవల్లి క్రిష్ణ, పోట్ల నాగేశ్వరరావు, నాగా సీతారాములు ముమ్మరంగా ప్రయత్నం చేస్తున్నారు. దీంతో సీపీఐ పార్టీకి కేటాయించినట్లుగా ప్రచారం జరుగుతున్నప్పటికి ఇప్పటి వరకు అధికారిక ప్రకటన రాలేదు. అయితే ఇందులో ఏమైనా చెర్పులు మార్పులు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి, తుమ్మల వర్గీయులు భయాందోళన చెందుతున్నారు. అయితే రాహుల్ గాంధీ సమక్షంలో జరిగిన చర్చల్లో పాలేరుకు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంకు తుమ్మల నాగేశ్వరరావుకు సీట్లు ఖరారైనట్లు తెలుస్తోంది. చూద్దాం రెండవ విడతలోనైనా ఈ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటిస్తారో..? లేదో..?



## గ్రామాల్లో దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

**ఏన్కూరు, అక్టోబర్ 15(విజయం న్యూస్):**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఆదివారం దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇవి తొమ్మిది రోజులపాటు జరగనున్నాయి. మొదటి రోజున అమ్మవారిని బాలత్రిపుర సుందరి దేవి అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఏన్కూరు, టిఎల్ పేట, జన్నారం, తిమ్మారావుపేట తదితర గ్రామాల్లో ఒకవైపు దేవి నవరాత్రి ఉత్సవాలు మరోవైపు బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి. దీంతో గ్రామాలన్ని సందడిగా నెలకొన్నాయి. ఈ కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కొత్త-పాత అనే తేడాలొద్దు..!

- నాయకులంతా కలిసి పని చేద్దాం
- పాలేరులో పొంగులేటి రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపే మన లక్ష్యం
- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- ఎస్ ఆర్ కన్వెన్షన్‌లో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ ఆత్మీయ సమావేశం



**(ఖమ్మం రూరల్-విజయం న్యూస్):**

కొత్త పాత అనే బేధం లేకుండా నాయకులంతా కలిసి పనిచేయాలని, మనందరి అంతిమ లక్ష్యం కాంగ్రెస్ విజయమేనని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం లోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఆదివారం ఖమ్మం రూరల్ మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికార దాహంతో పాలకులు అరాచకం సృష్టిస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లాలో అధికార నేతలు ఇష్టం వచ్చినట్లుగా ఇతర పార్టీల నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నాయకులు, కార్యకర్తలకు పొంగులేటి శీనన్న అండగా నిలుస్తారని అభయమించారు. ప్రజా సంక్షేమ పాలన కోసమే కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని తెలిపారు. గడపగడపకు కాంగ్రెస్ పేరిట ఊరురా తిరుగుతూ.. 6 గ్యారంటీలను వివరిద్దామన్నారు. పాలేరులో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా మనమందరం కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి , రూరల్ మండల అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, బైరు హరినాథ్ బాబు, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, కన్నేటి వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీనివాసరావు, సర్పంచులు గోనె భుజంగ రెడ్డి, ముత్యం చిన్న కృష్ణారావు, కేతినేని వేణు, చావా శివరామ కృష్ణ, పేర్ల పాండు, మాళోతు భోజ్యా, మాజీ సర్పంచులు బోడా వెంకన్న, మద్ది వీరారెడ్డి, తోట వీరభద్రం, ఏటుకూరి సుధాకర్, ఐతగాని అంజయ్య, ఆరెంపుల రామయ్య, బానోతు హరి, యర్రంశెట్టి వెంకటరమణ తదితరులున్నారు.

### నేలకొండపల్లి మండలంలో గడపగడపకు కాంగ్రెస్

వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం అందరికీ అందుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం ఆచార్ల గూడెం, ఆరెగూడెం గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఇంటింటికి వెళ్లి అందరిని పలకరించారు. వృద్ధులు మహిళలు నిరుద్యోగులు రైతులకు మేలు జరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉంటుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రసాద్ రెడ్డి తో మాట్లాడుతూ.. తమకు పథకాలు వర్తింప చేయలేదని విన్నవించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ వర్తింపజేస్తామని అభయం ఇచ్చారు.





## కూసుమంచి మండలంలో ఐక్యమవుతున్న గిరిజనులు..

- లోక్యతండా ఎంపీటీసీ జర్పుల బాలాజీ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం..
- భారీగా చేరుకున్న కార్యకర్తలు, నాయకులు..

**(కూసుమంచి-విజయం న్యూస్)**

అతి త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో కూసుమంచి మండలంలో ఉన్న లంబాడీ గిరిజనులందరు ఐక్యంగా ఉండాలని లోక్యతండా ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అన్ని పార్టీలలో ఉన్న బంజార గిరిజనులందరితో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ నాయక్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలోనే అత్యధిక జనాబా కల్గిన బంజారులపై ప్రభుత్వాలు, అన్ని పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయని, మనలో ఐక్యత లేకపోవడానికి ప్రధాన కారణంగానే మనపై చిన్నచూపు, చవితిప్రేమను చూపిస్తున్నాయన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే బంజారులపై ప్రేమను చూపించే నాయకులు, ఎన్నికల అనంతరం ఎవర్ని పట్టించుకోవడం లేదని, అగ్రకులాల అధిపత్య పోరులు మనమంతా సమిదులం అవుతున్నామని అన్నారు. అందుకే కూసుమంచి మండలంలోని బంజారా సోదరులందరు ఐక్యంగా ఉండి మన బలాన్ని నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం రాజకీయ నిర్ణయంపై చర్చ..మరోసారి సమావేశం అవ్వాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బంజారులందరు హాజరైయ్యారు.

# అందరికి ఒకే రోజు...

**పది మంది అభ్యర్థులకు బీఫామ్ లు ఇచ్చిన సీఎం కేసీఆర్**


**51 నియోజకవర్గాల్లో 10 నియోజకవర్గాలు మనవే**

**హర్షం వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**







తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ప్రకటించిన సీఎం కేసీఆర్ ఆదివారం అందులో కొంత మందికి బీఫామ్ లను అందజేశారు. హైదరాబాద్ లోని బీఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో హాజరైన సీఎం కేసీఆర్ 119 నియోజకవర్గాలకు గాను 51 నియోజకవర్గాల అభ్యర్థులకు బీఫామ్ లను సభా వేదికలోనే పంపిణి చేశారు. అందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన 10 మందికి బీఫామ్ లను స్వయంగా సీఎం కేసీఆర్ అందజేశారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, హరిప్రియనాయక్, మెచ్చా నాగేశ్వరరావు, సండ్రవెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, జడ్పీచైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్, భద్రాచలం ఇంచార్జ్ తెల్లం వెంకట్రావ్ లకు బీఫామ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా అభ్యర్థులు సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. కొంత మంది పాధాభివందనాలు చేసి ఆశీర్వాదం పొందారు. బీఫామ్ ఇచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కచ్చితంగా గెలిచివచ్చి మీకు గిఫ్ట్ గా ఇస్తామని హామినిచ్చారు. బీఫామ్ లు రావడంతో ఆయా నియోజకవర్గాల్లో కార్యకర్తలు, నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణి చేశారు.



## బిఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రకటనపై గులాబీ శ్రేణుల హర్షం..

### సంబరాలు చేసుకున్న గులాబీశ్రేణులు

**(ఖమ్మం, కూసుమంచి, ఖమ్మం రూరల్-విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు బీఆర్ఎస్ పూర్తి స్థాయి సమయత్తమైంది. ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ను ఆదివారం సుముర్తానా విడుదల చేశారు. శుభ సందర్భంలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పిలుపుతో జిల్లా వ్యాప్తంగా ఘనంగా గులాబీ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఖమ్మం జిల్లా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కూసుమంచి, ఖమ్మం రూరల్, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి, మిఠాయి పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

04 ఖమ్మం సోమవారం అక్టోబర్ |16 |2023
Visit on web site : www. vijayamdaily.com
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం
vijayam_daily
vijayam_telugu
vijayam_news
విజయం

# చెక్ పోస్టుల్లో 24గంటల పటిష్ట నిఘా పెట్టాలి

## చెక్ పోస్టులను తనిఖీ చేసిన కలెక్టర్ వి.పి.గౌతమ్
## బెల్ట్ షాపులను సీజ్ చేసిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 15(విజయంన్యూస్):**

చెక్ పోస్ట్ల వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ ఆదివారం రాత్రి సుబ్లేడు క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్ పోస్టు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎంత మంది విధులు నిర్వర్తించుచున్నది, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. గూడ్స్ వాహనాలను తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిస్టర్ ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు.



### బెల్ట్ షాప్‌ను తనిఖీ చేసి, సీజ్ చేయాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్

చెక్ పోస్ట్ తనిఖీ అనంతరం కలెక్టర్ ప్రక్కనే ఉన్న బానోత్ మంగీలాల్ షాపుని తనిఖీ చేశారు. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు గమనించి షాపులో తనిఖీలు చేయగా, అమ్మకానికి ఉంచిన మద్యం సీసాలు కలెక్టర్ గుర్తించారు. షాపు సీజుకు అధికారులను ఆదేశించారు. బెల్ట్ షాపులపై ఉక్కుపాదం మోపాలని, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే మద్యం షాపులపై చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా పాలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిణి, ఎస్డీసి రాజేశ్వరి, సిఐ జితేందర్ రెడ్డి, ఖమ్మం రూరల్ తహసీల్దార్ పివి. రామకృష్ణ, ఎన్నికల డిటి రవీందర్, ఆర్ఐ వీరయ్య, అధికారులు తదితరులు ఉన్నారు.

### గ్రీవెన్స్ డే రద్దు..

ఎన్నికల షెడ్యూల్ విడుదల దృష్ట్యా నేడు (సోమవారం) నిర్వహించే గ్రీవెన్స్ డే రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సంబంధ విధుల్లో అధికారులు నిమగ్నమై ఉన్నందున గ్రీవెన్స్ డే ను రద్దు చేసినట్లు ఆయన అన్నారు. ప్రజలు గమనించి, నేడు నూతన కలెక్టరేట్ కి గ్రీనెన్స్ విషయమై రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

- కాపు కులసంఘ నాయకులు తమ లైన్ దాటొద్దు
- పార్టీ పరమైన అంశాలను కులానికి అంటగటొద్దు
- కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ ది
- ప్రాధాన్యత కల్పించకుంటే పొన్నాల డీసీసీ నుంచి పీసీసీ వరకు ఎలా ఎదిగారు...?
- రేవంత్ రెడ్డి బీసీలను.. కాపులను విమర్శించలేదు
- కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన పొన్నాలను మాత్రమే వేలెత్తి చూపారు

**(ఖమ్మం-విజయం న్యూస్):**




బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే జిల్లా కాపు కులసంఘ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారని మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆరోపించారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ నాయకులు మొగిలిశెట్టి సరేష్, గంగిశెట్టి శ్రీనివాస్ నాయుడు, శీరంశెట్టి వేణు పటేల్, విప్లవ్ కుమార్ పటేల్ తో కలిసి మాట్లాడారు. సుమారు 40ఏళ్ల పాటు పార్టీలో ఉండి పార్టీ పదవులే కాకుండా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నికై ఎంతో లబ్ధిపొందిన పొన్నాల ఇప్పుడు స్వలాభం కోసం పార్టీకి రాజీనామా చేశారని విమర్శించారు. కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని తెలిపారు. లేకపోతే డీసీసీ నుంచి పీసీసీ వరకు పొన్నాల ఎలా ఎదిగేవాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీసీలను కానీ కాపులను కానీ విమర్శించలేదని కేవలం కాంగ్రెస్ ద్రోహి పొన్నాలను మాత్రమే విమర్శించారన్నారు. కాపు కుల సంఘ నాయకులు ఎవరూ తమ లైన్ దాటొద్దని పేర్కొన్నారు. కులం పరంగా ఎవరైనా తమను విమర్శిస్తే అందుకు తాము కూడా ముందుండి కొట్లాడతామని కానీ ఇక్కడ విమర్శించింది ఓ అవకాశవాదినేనని దానిని ఇంత రాద్ధాంతం చేయావల్సిన అవసరం లేదని సూచించారు. కాపు కుల సంఘ నాయకులుగా ఆ కుల సంఘానికే ప్రాధాన్యత ఇవ్వండి అంతేగానీ అధికార పార్టీ పదవులకో, లేక వారి ప్యాకేజీకో కక్కుర్తి పడి పార్టీ పరమైన అంశాలను కులాలకు అంటగట్టొద్దని హెచ్చరించారు. అస్సలు ఆ పార్టీయే రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రానప్పుడు మీరు ఎలా ఆ పార్టీ పదవుల కోసం ఆశపడుతున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కాపు కులస్తులు ఎవరూ బీఆర్ఎస్ మాయలో పడొద్దని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కాపులతో పాటు బీసీలుగా ఉన్న అన్ని కులాల వారికి సరైన న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు.

## పంట తెగుళ్ళ నివారణపై రైతులకు అవగాహన

**(కూసుమంచి-విజయంన్యూస్)**



మిర్చి, వరి ఇతర పంటలు తెగుళ్ళ రావడంతో రైతులు నష్టపోతున్న తరుణంలో తెగుళ్ళను ఎలా నివారించాలనే విషయం నాగార్జున కంపెనీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించారు. శనివారం కూసుమంచి మండలంలోని గట్టుసింగారం రైతు వేదికలో నాగార్జున కంపెనీ ఆధ్వర్యంలో పంటలను నష్టపెట్టె తెగుళ్ళ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండలంలోని పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ సందర్భంగా కంపెనీ రీజనల్ మేనేజర్ అవినాశ్ రెడ్డి, టేరిటరి మేనేజర్ ఏ.టీ.ఎస్ వెంకటసాయి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు నిరంతరం కష్టపడి సాగు చేసిన పంటలను ఆయా తెగుళ్ళు దెబ్బతీస్తాయని, మిరప పంటలో వచ్చే వివిధ రకాల రసం పిల్చే పురుగులైన తెల్లదోమ, పచ్చ దోమ, తామర పురుగు, ఆకు కింద వచ్చే ముడత, వాతావరణ ఒత్తిడి తట్టుకొని పూత కాయ రాలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సమయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో సరైనా మందును పిచికారి చేయడం వల్ల పంటకు పట్టిన తెగుళ్ళను నివారించే అవకాశం ఉంటుందన్నారు. ఈ తెగుళ్ళకు నాగార్జున కంపెనీ రసాయన మందుల పిచికారి విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ స్టాఫ్ గోపి, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మ్యానిఫెస్టోతో విపక్షాలకు గుండెలు గుబేలు..

- ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అన్ని స్థానాలను గెలుస్తాం
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్‌ను గెలిపించి కేసీఅర్‌కి కానుకగా ఇస్తా..
- రాష్ట్ర రవాణాశాఖమంత్రి పువ్వాడ అజయ్ కుమార్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



రాష్ట్రాన్ని ఒక ఒడ్డుకు చేర్చిన సీఎం కేసీఆర్ భవితకూ కలకాలం ఎదురేలేని బంగారు బాటలేసేందుకు జన మ్యానిఫెస్టోను ప్రకటించారని, నేడు ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాల గుండెలు గుబేలుమంటున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఈరోజు కేసీఆర్ చేతుల మీదగా బీ ఫార్మ్ పొందిన పువ్వాడ మాట్లాడారు.. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, తెలంగాణ ప్రజలకు అంతులేని సంతోషాన్ని కలిగిస్తే , అవకాశవాద, అబద్దాల విపక్షాలకు మాత్రం హార్ట్ స్ట్రోక్‌ను కలిగించిందని అన్నారు. ఖమ్మం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో తాను, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి కేసీఅర్ కి కనుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి గడపకు ఏదో ఒక సంక్షేమం అందిస్తున్నమని, నేడు మళ్ళీ కళ్యాణ లక్ష్మీ పెంపు, రైతులకు పించన్, రైతు బంధు పెంపు, కేసీఆర్ భీమా ప్రతి ఇంటికి ధీమా, మహిళలకు ఆర్థిక తోడ్పాటు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, ఆసరా పించన్ల పెంపు తదితర అనేక మానవీయ హామీలతో కూడిన బీఆర్ ఎస్ మ్యానిఫెస్టో రాజకీయ వ్యవస్థలో మరో నూతన చరిత్రకు నాంది పలికిందన్నారు. అండగా నిలిచి, అద్భుత విజయాల వైపు తెలంగాణను నడిపించిన సీఎం కేసీఆర్ ఇచ్చే హామీలను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని అన్నారు. నమ్మించి ముంచే, అరుపులు తప్ప అర్హతనే లేని హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మకపోగా, నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ మ్యానిఫెస్టోతో పల్లెల్లో, పట్టణాల్లో పండుగ వాతావరణం ఏర్పడిందన్నారు. గులాబీ మ్యానిఫెస్టో ప్రకటన వెలువడగానే, దీపావళి ముందే వచ్చినంత సంబరంగా ఊరూరా పటాకుల మోత మోగిందన్నారు. డిసెంబర్‌లో వెల్లడయ్యే తెలంగాణ ప్రజల తీర్పు, కేసీఆర్ గారు ప్రభంజనాన్ని భారతదేశానికి చాటిచెప్పనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# మంత్రి మాతృమూర్తి మృతికి ఎంపీలు నామ

## - మంత్రి ప్రశాంత్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

**(ఖమ్మం, విజయం న్యూస్)**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ మృతి పట్ల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు , ఎంపీ మన్నే శ్రీనివాసరెడ్డి సంతాపం తెలిపి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి స్వగ్రామమైన నిజామాబాద్ జిల్లా వేల్పూర్ గ్రామానికి ఆదివారం ఎంపీ శ్రీనివాసరెడ్డి తో కలసి వెళ్ళి ప్రశాంత్ రెడ్డి మాతృమూర్తి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాళు లర్పించా రు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నామ దైవాన్ని ప్రార్థించి, భరోసా కల్పించారు.

# మా ఆటమొదలైంది..

- ఇది ఆరంభమే.. దమ్ముంటే ఆపండి
- ఖమ్మంలో బీఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయం
- జిల్లాలో పదికి పది గెలుస్తాం
- విలేకర్ల సమావేశంలో పొంగులేటి, తుమ్మల
- తాతామధు ఓ పుడింగా: బాలసాని
- బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌కు తాళమేశారు :కార్పోరేటర్లు



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఆట ప్రారంభించింది.. ఇప్పుడే మా ఆట మొదలైంది.. ఇది ఆరంభం మాత్రమే.. సినిమా ఇంకా ఉంది.. దమ్ముంటే ఆపండి.. మీ వైపు ఎవరు మిగలరు.. ఖమ్మం కారు పార్టీలో కలవరం... కాంగ్రెస్ కు విజయం తథ్యమని మాజీ ఎంపీ, ప్రచారకమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎవరు ఊహించని విధంగా ఒక్కసారిగా ఖమ్మం బీఆర్ఎస్ పార్టీలో అపరేషన్ అకర్ష్ కు తెరలేపడంతో ఆ పార్టీ కీలక నాయకులు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ తో పాటు సీనియర్ కార్పోరేటర్లు కమర్తపు మురళీ, చావానారాయణ రావు, సైదరావులతో మరి కొంత మంది కార్పోరేటర్లు, కీలక నాయకులను పొంగులేటి, తుమ్మల భేటి కాగా, వారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో బాలసాని లక్ష్మినారాయణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అతి త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఎవరు ఆపలేరని అన్నారు . ఇప్పటివరకు ఒక ఎత్తు ఇక నుంచి మరో ఎత్తు ఆటమొదలైంది%ొా%కేసీఆర్ మోసం ,దగా మాటలను ప్రజలు విశ్వసించడం లేదని అన్నారు . దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, టీఎస్ పిఎస్సీ అవకతవకలు, అన్ని దగా మాటలే అని ప్రజలకు అర్థం అయ్యాయని అన్నారు. తెలంగాణ నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు %ఆయన అప్రకటించిన విధంగా నిరుద్యోగ భృతి లేదు %ొా%కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు ఎవరు అన్నం తినలేదు %ొా%తాను వచ్చిన తర్వాతనే అన్నం తింటున్నట్లుగా చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో శ్రీశైలం ,నాగార్జునసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజక్ట్ లు కట్టించింది కాంగ్రెస్ కదా%ొా%?అని వారు ప్రశ్నించారు . అన్నిట్లో అవినీతి ,కుటుంబ పాలన చివరకు ప్రజాప్రతినిధులకు కూడా విలువలేదు %ొా%.ఇదేమంటే తమ పార్టీ తమ ఇష్టం అన్నట్లు ఉంది వ్యవహారం ఇందుకేనా మనం తెలంగాణ తెచుకున్నదని ఒక పక్క ఉద్యమకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని కల్వకుంట్ల ఫ్యామిలీపై ధ్వజమెత్తారు. అంతే కాకుండా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై మండిపడ్డారు. ఆయనేదో సీఎంలా ఫీల్ అవుతున్నారని, ఖమ్మంలో కాంగ్రెస్ పార్టే లేదని గొప్పలు చెప్పారని అన్నారు. మేము రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో మచ్చుకు చూపించామని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని అన్నారు. ఇంకా సినిమా చాలా ఉందని, ఖమ్మం బీఆర్ఎస్ లో ఏం మిగిలదని ధీమా వ్యక్తం చేశారు. కొద్ది రోజులు పోతే మంత్రి వద్ద ఆ నలుగురు తప్ప మరేవ్వరు మిగలరని అన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతు బాలసాని తనకు మొదటి నుంచి అనుచరుడిగా ఉన్నారని అందువల్లనే ఆయన్ను పార్టీలోకి ఆహ్వానించేందుకు వచ్చామని అన్నారు . మా ఆహ్వానాన్ని మన్నించి మాతో కల్సి నడుస్తానని అన్నారని ఇది సంతోషించ దగ్గ విషయమని అన్నారు .గతంలో జిల్లాను ఏవిధంగా అభివృద్ధి చేసుకున్నామో తిరిగి అదే విధంగా చేసుకుం దామని అన్నారు. జిల్లాలో అనేక పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేయాల్సి ఉందని అన్నారు . అందుకు ప్రజలు ఆలోచించాలని అన్నారు

## . తాతామధు ఓవర్ యాక్షన్ ఎక్కువైంది : బాలసాని

ఖమ్మం జిల్లా బీఆర్ యస్ అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు ఏమైనా పుడింగా ? ఆయన ఎక్కడ నుంచి వచ్చారు అమెరికా నుంచి వచ్చి పుడింగినని చెప్పి ఆయనకు ఎమ్మెల్సీ పదవి ,జిల్లా అధ్యక్ష పదవి ఇస్తారా..? అంతటి పుడింగ్ ఎవరు లేరా..? అంటూ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ మండి పడ్డారు. రెండు కీలక పదవులు ఆయనకే ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చివరకు తాను అడగకుండానే ఇచ్చిన భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జి పదవి కూడా తనకు తెలియకుండానే తీసివేయడం ఎలాంటి న్యాయమో చెప్పలేక పోయారని అన్నారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఇప్పిస్తానని చెప్పిన మంత్రి పువ్వాడ తనకు ఇప్పించిక పోవడం ఒక బీసీని తీసి నాకు కాకుండా ఎవరికైనా బీసీకి ఇచ్చారా ..? అంటే అదిలేదని అన్నారు. పార్టీలో తనను ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా ఆగౌరపరచడం,అవమానపరచడం పై మండిపడ్డారు. తాను ఏ పదవి ఆశించకుండా పార్టీలో పనిచేద్దామని అనుకుంటే కనీస గౌరవమర్యాదలు లేవని అన్నారు. తనదగ్గరకు వచ్చిన మంత్రి పువ్వాడ, ఎంపీ వద్దిరాజుతో అదే చెప్పానని అన్నారు. మంత్రులు కేటీఆర్,హరీష్ రావులతో మాట్లాడించారని వారికీ కూడా తనకు జరిగిన అవమానాల గురించి చెప్పానని అన్నారు.

## ఆఫీస్‌కు తాళమేశారు

తాతా మధుకు ఎమ్మెల్సీ ఉండగా జిల్లా అధ్యక్షులుగా భాద్యతలు అప్పగిస్తే బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుందని కార్పోరేటర్లు తెలిపారు. గతంలో నిత్యం ప్రజలు కార్యకర్తలతో కళకళలాడే జిల్లా కార్యాలయం ఆయన అధ్యక్షుడు అయిన తర్వాత ఈగలు కొట్టుకుంటుందని ఆరోపించారు. %ొా%కార్యాలయం తెరిచినోడేవ్వరు లేరని, ఆఫీస్ కు తాళం వేశారని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ కార్యాలంకు తాళం వేసి ఉంచేందుకేనా..? అధ్యక్ష పదవి ఇచ్చిందని మండిపడ్డరు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సాదురమేష్ రెడ్డి, విజయ్ బాబు, పీసీసీ అధికార ప్రతినిది మద్ది శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరైయ్యారు.



# కాంగ్రెస్‌లో చేరిన జూకూరి

### ఆయనతో పాటు పదుల సంఖ్యలో చేరిన నాయకులు, కార్యకర్తలు

(కూసుమంచి-విజయం న్యూస్):

మాజీ ఎంపీపీ, సీడీసీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు జూకూరి గోపాలరావు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీ సభ్యత్వానికి, పదవులకు రాజీనామా చేసిన ఆయన ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే జూకూరిగోపాలరావుతో పాటు ఆయన స్వగ్రామం పెరికసింగారం గ్రామానికి చెందిన పదుల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువ కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ నియంత పాలనతో విసిగి అనేకమంది నాయకులు, శ్రేణులు కాంగ్రెస్ లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. జూకూరి వెంట పెరికసింగారం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. వారిలో బొక్క ఇంద్రసేనా రెడ్డి, పెద్ద వీటి లక్ష్మారెడ్డి, బైరిసెట్టి శ్రీనివాసరావు, కందునూరి మల్లేశ్వరరావు, చిమ్మట నర్సయ్య, కందునూరి లక్ష్మీనారాయణ, బాదంశెట్టి శ్రీను, జూకూరి గురునాథం, ఈర్ల వీరబాబు తదితరులు ఉన్నారు.

# పొంగులేటిదే పాలేరు.. కాంగ్రెస్ దే తెలంగాణ

- కందాల గెస్ట్ హౌజ్ కి... కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- బతుకమ్మలతో ప్రసాద్ రెడ్డికి ఘనస్వాగతం
- నాయకన్ గూడెంలో గడపగడపకు కాంగ్రెస్



(కూసుమంచి-విజయం న్యూస్):

పాలేరు నియోజకవర్గంలో గెలుపు పొంగులేటి శ్రీనివాస రెడ్డిదేనని... తెలంగాణలో కాంగ్రెస్ అధికారమని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో శనివారం జరిగింది. బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం కావడంతో ఎంగిలి పూల బతుకమ్మలు, కోలాట నృత్యాలతో ప్రసాద్ రెడ్డికి ఆ గ్రామ మహిళలు ఘనస్వాగతం పలికారు. వారితో కలిసి బతుకమ్మలాడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఓడి గెస్ట్ హౌజ్‌కి పరిమితమవుతాడన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారం కోల్పొయి కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితమవ్వడం ఖాయమన్నారు. ప్రజల చూపంతా కాంగ్రెస్ వైపే ఉందని తెలిపారు. ఎప్పుడెప్పుడు హస్తం పార్టీకి ఓటు వేయాలా అని ఉవ్విళ్లురుతున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంతోనే అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం దక్కుతుందని హామీ ఇచ్చారు. అనంతరం ప్రవళిక మృతిని నిరసిస్తూ గ్రామంలో నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి ప్రసాద్ రెడ్డితో పాటు బజ్జూరి వెంకటరెడ్డి, భీష్మా చారి, సుధీర్ రెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దామోదర్, దేశబోయిన నాగేశ్వరరావు, గడ్డం గంగయ్య, గొల్లపూడి వీరన్న, లింగారెడ్డి, కందుల రాజా, బి. సోమిరెడ్డి, ఎస్.బి రెడ్డి, ఖాదర్ బాబు, సూర్యనారాయణ రెడ్డి, బానోత్ సెట్రామ్, యడవల్లి రామిరెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి తదితరులున్నారు.



# కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

## ఆరు గ్యారెంటీలతో అందరి మేలు ఖాయం

## కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

## తిరుమలాయపాలెం మండలంలో పర్యటన



**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలందరికీ సంక్షేమం దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తిరుమలాయపాలెం, పిండిప్రోలు, గోల్ తండా, పాతర్లపాడు, బీసరాజ్ పల్లి తండా, పాపాయి గూడెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో అనేక కుటుంబాలను కలిశారు. ఇటీవల వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదాలతో గాయపడిన వారిని కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి పలుచోట్ల మాట్లాడుతూ..వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఆరు గ్యారెంటీలతో అన్ని కుటుంబాలకు లబ్ధి కలుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీను, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, అరవింద్ రెడ్డి, జాలా కిరణ్, పోట్ల కిరణ్, జడల నగేష్, జడల రమేష్, గోళ్ల లింగయ్య, సైపుద్దీన్, చామకూరి రమేష్, తాటికొండ కిరణ్, దొడ్డా గురువయ్య, చల్లా వెంకటేశ్వర్లు, పోట్ల ప్రవీణ్, సైదా, ఫయాజ్, ఇమామ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

### నేలకొండపల్లి మండలంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం

నేలకొండపల్లి: త్వరలో జరగబోయే ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఏర్పడుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మండలంలోని మంగాపురం తండా, చిన్నతండాల్లో శుక్రవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి అందరినీ పలకరిస్తూ సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు సరిగ్గా రావట్లేదని, అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించలేదని పలువురు ఆయనకు మొర పెట్టుకున్నారు. ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని ధైర్యం చెప్పారు. ఆరు గ్యారెంటీల గురించి వివరించి చెప్పారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే ప్రజలందరికీ సంక్షేమం దక్కుతుందని పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి, సీత్యా, శ్రీను, గోప్యా, రాధాకృష్ణా, నెల్లూరి భద్రయ్య, చెర్వు స్వర్ణ, కొడాలి గోవిందరావు, నరేష్, మామిడి వెంకన్న, తేజావత్ శివాజీ, ఎస్. గురునాధం, కుక్కల నగేష్, రాజా, భూక్యా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఖమ్మం రూరల్‌లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆరెకోడు గ్రామానికి చెందిన గునిగంటి లింగమ్మ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా నాయుడుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురిని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకటరెడ్డి, ఖైరు హరినాధ్ బాబు, సూదగాని ఉపేందర్, ఉప్పగండ్ల ప్రసాద్, ఏనుగు వెంకటరెడ్డి, అజ్మీరా అశోక్, గునిగంటి రమేష్, కుసుమ రాజా, గునిగంటి గాంధీ, బాబు, గుండా మల్లయ్య, యర్రంశెట్టి వెంకటరమణ, సూదగాని జగదీష్, కర్లపూడి భద్రకాళి, గునిగంటి సురేష్ తదితరులున్నారు.



# మదిలో కలవరం..

- బాలసాని రాకతో తప్పని వర్గపోరు
- సొంత మండలంలో గులాబీ దళం పయనం ఎటు?
- అయోమయంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు
- రాజీనామా కొందరు నాయకుల్లో సంబురం
- ఆయన రాకను వ్యతిరేకిస్తున్న కొందరు కాంగ్రెస్ శ్రేణులు



**(నూగురు వెంకటాపురం/భద్రాచలం-విజయం న్యూస్):**

ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీలోకి స్వాగతించారు. వారి పిలుపును బాలసాని అంగీకరించడంతో వెంకటాపురం మండలం లోని కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు కలవరం చెందుతున్నారు. బాలసానితో నడిస్తే ప్రాధాన్యత తగ్గుతుందని అనుచరులు, పంపకాల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. సుదీర్ఘ కాలం పాటు ఇరు పార్టీల నాయకులు ఒకరినొకరు విమర్శించుకున్నారు. భూ కబ్జా కోరులుగా, అవినీతిపరులుగా, అక్రమార్కులుగా ఆరోపించుకున్నారు. ఇంతకాలం పాటు ఎవరేమి చేసినప్పటి పార్టీ పరంగా ఏదైనా లబ్ధి చేకూరినప్పుడు ఎవరికి వారు జమేసుకునేవారు. బాలసాని కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం ఆ పరిస్థితి ఉండదనే భావన కొందరి నాయకుల్లో మెదులుతున్నట్లు, వర్గీయులు కూడా ఆయనతో నడిస్తే వచ్చిన ఫలం బాగాలవుతుందనే ఆలోచనలు ఉన్నారట. అప్పుడు వారి లబ్ధి మరింత తగ్గుతుందని ఇటు కాంగ్రెస్, అటు బిఆర్ఎస్ నాయకులు ఆందోళనలో పడ్డారట. కొద్దికాలంగా బాలసాని కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ప్రచారం జరిగినప్పుడు తోచిపుచ్చిన నాయకుల్లో కొందరు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. బాలసానితో నడవాలా? విడవాలా? తేల్చుకోలేని డైలమాలోకి వెళ్తున్నారు. నిన్నటి వరకు పెద్దాయన అండ చూసుకొని హస్తం నేతలను, కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలతో పాటు, అభిమానుల సైతం ప్రత్యక్షంగాను పరోక్షంగా విమర్శించారు. దొంగల వలె ప్రస్తావించారు. ఉన్నఫలంగా అధికార పార్టీకి స్వస్తి పలికి కాంగ్రెస్ వైపు చూపు పడడంతో ఆయన అండ చూసుకొని గుడ్డలు చింపుకున్న వారు అయోమయంతో మౌన వ్రతం పాటిస్తున్నారు. బాలసాని రాజీనామా బయటకు రావడంతో వర్గీయులు మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని తదుపరి కార్యాచరణపై చర్చించినట్లు సమాచారం. అందులో కొందరు బాలసానితో నడిచేందుకు సిద్ధపడినట్లు తెలుస్తుంది. మరికొందరు అభిప్రాయాన్ని వాయిదా వేసినట్లు విశ్వసనీయ సమాచారం. వాయిదా వేసిన వారిలో అత్యధికులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటున్నట్లు వ్యక్తితో ప్రయాణాన్ని వ్యతిరేకించినట్లు కూడా సమాచారం.

### రాజీనామా కొందరిలో ఆనందం:

అధికార పార్టీలో వర్గపోరు ఎప్పటినుండో నడుస్తుంది. మండలంలో పార్టీని పూర్తిస్థాయిలో హస్త గతం చేసుకోవాలని కొందరు నాయకులు ఎదురుచూస్తున్నారు. కొద్దిరోజుల నుండి బాలసాని పార్టీని వీడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆ ప్రచారం నిజం కావాలని కొందరు నాయకులు మదిలో వేల మొక్కులు మొక్కుకున్నారు. ఆదివారం ఆయన రాజీనామా చేసిన విషయం తెలవడంతో ఆ మొక్కులు ఫలించాయన్న ట్లుగా సంతోషప డుతున్నారు. సంబరాలు జరుపుకుంటున్నారు. జల్సాలు, పార్టీలు జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వారి ఆశలు నెరవేరినందుకు ఫలితం దక్కిందని మురిసిపోతున్నారు. పార్టీ లావాదేవీలకు రారాజులం అంటూ సంకలు గుద్దుకుంటున్నారు.

### బాలసాని రాకకు వ్యతిరేకం:

ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరినందుకు, ఆయన నిర్ణయాన్ని సమర్థించే వారితో పాటు వ్యతిరేకించే వారు కూడా ఉన్నారు. ఒకే ప్రాంతంలో ఉంటూ ఇంతకాలం కొట్లాడి, ప్రస్తుతం ఒకటిగా కలుస్తున్నందుకు కాంగ్రెస్ పార్టీలో ఉండే కొందరు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ పార్టీని నమ్ముకొని కష్టసుఖాల్లో నిలబడి పోరాడుతున్నామంటూ కొందరు బాలసాని రాకను వ్యతిరేకిస్తున్నారు. ఆయన రావడం వల్ల మండలంలో విభేదాలు వస్తాయని, వర్గపోరు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ముఖ్యంగా పంపకాల్లో అన్యాయం జరుగుతుందనే భావనను కూడా సన్నిహితులతో వ్యక్తపరుస్తున్నారు. ఎన్నికల సమయంలో బాలసాని కాంగ్రెస్ పార్టీలో చేరడం ఒక విధంగా ఎమ్మెల్యే అభ్యర్థికి బలాన్ని చేకూరుస్తుంది. ఎమ్మెల్యేగా విజయం సాధించాక మండల పార్టీ నాయకులను విస్మరించి బాలసాని పంచన చేరితే వారి అనుమానం నిజం అవుతుందనే చెప్పాలి.



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**ఏన్కూరు, అక్టోబర్ 15(విజయం న్యూస్):**

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు నల్లబోతుల రమేష్ మాట్లాడుతూ.. దేశం గర్వించదగ్గ వ్యక్తుల్లో అబ్దుల్ కలాం ఒకరిని, శాస్త్రవేత్తగా, ఆర్థికవేత్తగా, దేశానికి ఎనలేని సేవలందించిన కలాం అసలైన భారతరత్న అని, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని కొనియాడారు. సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతిగా ఎదిగిన ఆయన స్వయంకృషికి నిదర్శనమని, కలలు కనండి వాటిని సాకారం చేసుకోండని నినాదించిన వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు. యువత ఆదర్శం ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా రెంటపల్లి నారాయణ, మండల ఉపాధ్యక్షుడు మొరబోయిన కృష్ణ, వజినేపల్లి దర్గయ్య, ఇల్లూరి నరసింహారావు, ఏర్పుల బిక్షం, కొదుమూరి సురేష్, ఖాసీం, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తో షర్మిళ దోస్తీ కటీఫ్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్ర రాజకీయాల్లోనే లేడి టైగర్ గా, ఫైర్ బ్రాండ్ గా పేరుగాంచిన వైఎస్ షర్మిళ అతిచిన్నవయస్సులోనే రాజకీయ పార్టీ స్థాపించి అధికార పార్టీలకు ముచ్చెమటలను పట్టించారు. ప్రజల గుండె చప్పుడు గా పేరుగాంచిన స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయురాలు వైఎస్ షర్మిళ రాజన్న రాజ్యం పేరుతో నూతన పార్టీని స్థాపించి ప్రజల్లోకి వెళ్లారు. అనితకాలంలోనే ప్రజాధారణ పొందిన రాజకీయ నాయకురాలిగా గుర్తింపు పొందారు.. అధికారమే లక్ష్యంగా ముందుకు సాగిన ఆమె, అధికార పార్టీలు, ప్రతిపక్షాలపై నిప్పులు చేరిగారు. రాజన్న రాజ్యంలో పాలన ఎలా ఉంది..? నేటి నైజం దోర పాలన ఎలా ఉంది అంటూనే సీఎం కేసీఆర్ పై బాణం ఎక్కుపెట్టి ముందుకు కదిలిన వైఎస్ షర్మిళ ఆలోచనకు..అదిలోనే స్పీడ్ బ్రేకులు పడుతున్నట్లు కనిపిస్తున్నాయి.. ఎంత వేగంగా పార్టీని స్థాపించారో..? అంతే వేగంగా పార్టీని ముంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి.. మరో పార్టీలో విలీనం చేసేందుకు అడుగులేస్తున్నట్లుగా ముమ్మరంగా ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆమె రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థికంగా మారిందనే చెప్పాలి.. పార్టీని విలీనం చేయడమా..? మరో పార్టీతో పొత్తుతో ముందుకు వెళ్లడమా అనే విషయంలో తర్జన భర్జన పడిన అధినేత్రి.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన షాక్ తో కలవరపడుతున్నట్లు కనిపించారు. మట్టి పట్టుకుని ప్రమాణం చేసిన వైఎస్ షర్మిళ.. ఆ సీటులో పోటీ చేసేందుకు అధిష్టానం వద్ద మంకుపట్టు పట్టినప్పటికి చివరి నిమిషంలో ఆమె నిర్ణయాన్ని మార్చుకున్నారు.. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీ వైఎస్ షర్మిళ పట్ల పూర్తి స్థాయిలో నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆమె ప్రజా ప్రస్తానమే..ప్రజాపోరాటమే అన్నట్లుగా ముందుకు వెళుతున్నారు. ఇంతకు ఆమె అడుగులే ఎటువైపు పడుతున్నట్లు.. ఆమె రూట్ ఎటువైపు..? మరింత వివరాలు తెలుసుకుందాం..? ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానానంతరం తన కుమారుడు వైఎస్ జగన్ ను సీఎంగా చేసేందుకు వైఎస్ షర్మిళ రాజకీయ రంగప్రవేశం చేసింది. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో షర్మిళ ఎవరో సమాజానికి తెలియలేదు. కానీ వైఎస్ మరణం తరువాత అన్న కోసం రాజకీయ ప్రవేశం చేసిన వైఎస్ షర్మిళ ఉమ్మడి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసింది. ఆనాటి కాంగ్రెస్ సర్కార్ ను తూర్పారభట్టిన వైఎస్ షర్మిళ రాష్ట్ర విభజన అనంతరం అన్నను సీఎంగా చేసేందుకు ఏపీలో పర్యటించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో జగన్ సీఎం కాగా, 2021లో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు చేసేందుకు గాను వైఎస్ షర్మిళ ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఖమ్మం కేంద్రంగా వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని స్థాపించి అధికారమే లక్ష్యంగా, రాజన్న రాజ్యం స్థాపన కోసం పార్టీని ప్రారంభించారు. ఆనాటి నుంచి నేటి వరకు విరామం లేకుండా అధికార పార్టీలపై పోరాటం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు వైఎస్ షర్మిళ మరోసారి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. దీంతో ప్రజలందరు కూడా అడుగడుగున నీరాజనాలు పలికారు. వైఎస్ఆర్ కూతురు మా వాడకు వస్తుందనే ఆలోచనతో ప్రజలందరు బ్రహ్మరథం పట్టారు. అయితే కొత్తవారేవ్వరు పార్టీలో చేరడం లేదు. వైఎస్ షర్మిళ అనుకున్నంత స్థాయిలో కాకుండా కనీసం 5శాతం మంది ముఖ్యనాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం లేదు. దీంతో వైఎస్ షర్మిళకు పార్టీ నడిపే విషయంలో క్లారిటీకి వచ్చినట్లు కనిపిస్తున్నారు. మరో పార్టీతో కలిసిపోకపోతే రాజకీయంలో వెనకబడి పోతామని భావించిన వైఎస్ షర్మిళ అందుకు గాను కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపారు. అయితే మొదట పార్టీతో పొత్తు అనుకున్నారు. కానీ కాంగ్రెస్ అదిష్టానం అంగీకరించకపోవడంతో విలీనం వరకు వచ్చింది.. బీఆర్ఎస్ పార్టీని ఓడించాలంటే కాంగ్రెస్ పార్టీ పొత్తు తప్పని సరి అవసరమని భావించిన వైఎస్ షర్మిళ ఆ విధమైన చర్చలు ప్రారంభించారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకె శివకుమార్ ద్వారా చర్చలు జరపగా పార్టీలో విలీనం చేసేందుకు అంగీకరించారు. అయితే సీట్ల సర్దుబాటు విషయంలో జాప్యం జరిగింది. పాలేరు టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడినప్పటికి కాంగ్రెస్ పార్టీ మాత్రం ఖమ్మం ఎంపీగా పోటీ చేయాలని, అవసరమైతే కేంద్రమంత్రి పదవి దక్కే అవకాశం ఉంటుందని నచ్చజెప్పారు. ఆమె



అంగీకరించినట్లు తెలిసింది. అయితే కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాత్రం దానికి అంగీకరించలేదు. వైఎస్ షర్మిళది ఆంధ్రప్రాంతమని, ఇప్పుడు పార్టీలో విలీనం చేసుకుంటే సీఎం కేసీఆర్ సెంటిమెంట్ తో కొడతారని ఆదిష్టానానికి చెప్పారు. ఈ ఎన్నికల వరకు నిశబ్ధంగా ఉండాలని, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్టీలో విలీనం చేసుకునేందుకు అంగీకరించారని తెలిసింది. ఈ విషయంపై వైఎస్ షర్మిళ సీరియస్ అయినట్లు సమాచారం. కచ్చితంగా తెలంగాణలో ఉంటానని ఇక్కడే రాజకీయం చేస్తానని అన్నట్లుగా తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ అదిష్టానం షర్మిళను లైట్ గా తీసుకున్నారు. ఆమె ప్రతిపాదనలను పట్టించుకోలేదు. కనీసం స్పందించలేదు. నాలుగు నెలలైన ఎవరు పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు సునిల్ తో చర్చలు జరిపారు. ఆయన అధిష్టానానికి సూచన చేశారు. అయినప్పటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అంగీకరించకపోవడంతో ఆమెను పూర్తిగా పక్కన బెట్టారు. దీంతో అగ్రహించిన వైఎస్ షర్మిళ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు. నాయకులతో మాట్లాడారు. వారందరి నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేయాలని నిర్ణయించారు.

## పాలేరు నుంచి షర్మిళ

పాలేరు నియోజకవర్గ ప్రజలకు మట్టి సాక్షిగా మాటిచ్చిన వైఎస్ షర్మిళ వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నుంచి బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. గురువారం లోటస్ పాండ్ లో వైఎస్ఆర్ టీపీ రాష్ట్ర ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించగా, రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులను బరిలో నిలపాలని నిర్ణయించారు. అంతే కాకుండా వైఎస్ షర్మిళతో పాటు స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతిమణి విజయమ్మను హైదరాబాద్ నగరంలోని ఓ నియోజకవర్గంలో, అలాగే వైఎస్ షర్మిళ భర్త అనిల్ ను రంగారెడ్డి జిల్లాలో పోటీ చేయించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వైఎస్ షర్మిళ పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆమెతో కలిసి నడిచిన కొంత మంది నాయకులకు బీఫామ్ లను ఇచ్చారు. మరికొన్ని నియోజకవర్గాలకు సమయత్తమవుతున్నారు.

## ఓట్లు చీల్చోద్దనే ఆలోచనతోనే విలీనమవుదామనుకున్న : వైఎస్ షర్మిళ

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని ఓడించాలంటే కచ్చితంగా శత్రువులందరు కలిసి ఐక్యం కావాలని, అందుకే కాంగ్రెస్ పార్టీతో కలిసి వెళ్తే ఓట్లు చీలే అవకాశం ఉండదని భావించానని వైఎస్ షర్మిళ మీడియాకు తెలిపారు. లోటస్ పాండ్ లో రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం జరిగిన విలేకర్ల సమావేశంలో స్పష్టం చేశారు. రాష్ట్రంలో 119 నియోజక వర్గాల్లో వైఎస్ఆర్టీపీ పోటీ చేస్తుందన్నారు. 119 నియోజక వర్గాల్లో గట్టి పోటీ ఇస్తామని, బి ఫామ్ ల కోసం ధరకాస్తు పెట్టుకోవచ్చన్నారు. నేను పాలేరు నుంచి పోటీ చేస్తానని, రెండో చోట నుంచి కూడా పోటీ చేయాలని డిమాండ్ ఉందని, అది ఆలోచిస్తున్నానని తెలిపారు. బ్రదర్ అనిల్,విజయమ్మ ని కూడా పోటీ పెట్టాలని డిమాండ్ ఉందని, అవసరం అయితే అనిల్, విజయమ్మ సైతం పోటీ చేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తో కలిసి వెళ్తే ప్రజా వ్యతిరేక ఓటు చీలదు అనుకున్నామని, ప్రజా వ్యతిరేక ఓటు చీల్చిన అపఖ్యాతి వస్తుంది అనుకున్నామని అన్నారు. ఓట్లు చీలిస్తే కేసీఅర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడు అని అనుకున్నామని, అందుకే కాంగ్రెస్ తో చర్చలు జరిపామని అన్నారు. 4 నెలలు ఎదురు చూశామని, అయినప్పటికి కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. రాష్ట్రంలో మళ్ళీ వైఎస్సార్ సంక్షేమ పాలన తీసుకు వస్తామని, వైఎస్ఆర్ టీపీ అభ్యర్థులు బారీ మెజారిటీ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలందరు సహాకరించాలని కోరారు.

# పల్లె బాటలో నాయకులు..

(నూగురు వెంకటాపురం-విజయం న్యూస్):

ఎప్పుడెప్పుడని ఎదురుచూస్తున్న ఎన్నికలు రానే వచ్చాయి. ఎన్నికల్లో ఎలాగైనా విజయం దక్కించుకోవాలని అభ్యర్థులు, అనుచరులు పల్లెబాట పట్టారు. గ్రామాల్లోని ప్రజలకు ఐదేండ్ల క్రితం చూపించిన నాయకుల ముఖాలు మరల ఇప్పుడు దర్శనమిచ్చేందుకు సన్నద్ధమయ్యారు. ఎమ్మెల్యేలుగా గెలుపు వరించాలని అభ్యర్థులు చేస్తున్న తపస్సులకు మండలాల్లోని పార్టీల నేతలు వంత పాడుతూ కంటికి కనిపించని విధంగా ఓటర్లకు పొర్లుదండాలు పెడుతున్నారు. తమ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఐదు సంవత్సరాలపాటు మరల ప్రజానికంపై అజమాయిషి చెయ్యొచ్చని మనుసులో మొక్కులు మొక్కుతున్నారంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. వారి పెత్తనం కొనసాగాలంటే ఓ మెట్టు దిగి పల్లెకు పరుగులు తీయక తప్పదు. అదే పనిలో అందరూ అభ్యర్థులతో పాటు అన్ని పార్టీల నాయకులు సిద్ధమయ్యారు. శత్రుత్వాన్ని మరిచి మిత్రుత్వం చేసుకోవాలని ఉరకలు వేస్తున్నారు. ఎప్పటికప్పుడు పార్టీ పథకాలను, వ్యక్తులను ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రజల్లో ఉండేలా జాగ్రత్తలు వహిస్తున్నారు.

మోసపూరిత మాటలు నమ్మొద్దని ఒకరు.. ముసలి కనీళ్లకు లొంగొద్దని ఇంకొకరు.. ఒక్క అవకాశం ఇవ్వాలంటూ మరొకరు.. అభివృద్ధి చేస్తానంటూ వేరొకరు ఇలా జోరుగా ప్రచారాన్ని పెంచారు. ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా గ్రామాల వారితో బంధుత్వాలను కలిపే పిలుపులతో దూకుడు పెంచారు. గడచిన కాలంలో ఎన్నడూ గుర్తురాని గ్రామాలను సైతం సందర్శించి పరామర్శలు.. ఓదార్పులు.. ఆశీర్వాదాలు.. పలకరింపులు చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తున్న సంఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి. ఇగ అభివృద్ధి విషయానికొస్తే మాత్రం వారిపై వీరు.. వీరిపై వారు విమర్శలు.. ప్రతి విమర్శలు వినలేం కనలేం అనే మాదిరి ఉంటున్నాయి. ఎక్కువగా గ్రామాల్లో సంచరించే మండల పార్టీల నాయకులు డప్పు కొట్టడం, పాట పాడడం వంటి సంఘటనలను చూసి ఒక విధంగా ఆశ్చర్యానికి గురి చేస్తుందనే చెప్పాలి. ఎన్నికల కోడ్ అమలవడంతో ఎలాగైనా అధికారాన్ని దక్కించుకునే పనిగా ప్రజలకు చేరువగా వెళుతున్నారు.

## నక్క వినయాలను ఎలా నమ్మాలి:

జరగబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కలసి ఆశీర్వదించండి. అభివృద్ధి చేసి చూపిస్తాం అంటూ వచ్చే ఎమ్మెల్యే అభ్యర్థుల మాటలను ఓటర్లు విని విని అలసిపోయినట్లు కనిపిస్తున్నారు. ఇవన్నీ జూట మాటలేనంటే ఆచరించేవారు లేరనే భావన ప్రజల మనసుల్లో నాటుకు పోయింది. గెలిచిన తర్వాత ఎన్నడూ కనిపించని నాయకుల ముఖాల దర్శనం మరల ఎన్నికల సమయానికేనా? అనే ప్రశ్నలకు తావునిస్తున్నాయి. కొన్ని గ్రామాలలో ప్రజల అవసరాలకు ముఖం చాటేసుకునే నాయకులను చీదరించుకునే పరిస్థితులు అక్కడక్కడ నెలకొంటున్నాయి. గిరిజన ప్రాంతంలో అనేక గ్రామాలు ప్రతి ఏటా నీళ్ల ఎద్దడితో అష్ట కష్టాల పాలవుతున్నాయి. ఎన్నికలకు ముందు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ప్రగల్బాలు చెప్పే నాయకులు పదవి కాలం ముగిసినప్పటికీ ఆ సమస్య అలానే కనిపిస్తుంది. ఈసారి ఓటు కోసం అటువంటి గ్రామాల్లో ప్రవేశిస్తే తిరగబడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి మరెన్నో సమస్యలు ఏజెన్సీ ప్రాంతాల్లో కోకొల్లలుగా కనువిందు చేస్తున్నాయి. నాయకుల మాటలకు విసిగిపోయిన ప్రజలు కూడా టక్కరి బ్యాచులు ఎదురొస్తే తప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.

## తలనొప్పిగా మారనున్న ఎన్నికలు:

గత ఎన్నికల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్ మధ్య పోటీ బలంగా సాగింది. కానీ ఈ సారి పోటీ మండలంలో అన్ని పార్టీల నాయకులకు తలనొప్పి తెచ్చి పెడుతుందని అనడంలో సందేహం లేదు. బిజెపి నుండి టికెట్ ఆశిస్తున్న వారిలో ఈ ప్రాంత వాసి చెరుకూరి సతీష్ కుమార్ కూడా ఉన్నారు. అధిష్టానం ఆయనకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందని విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ ను వీడినప్పటి నుండి టికెట్ వస్తుందని దూకుడు పెంచిన ఆయన ప్రచారం చేయడం మానలేదు.. మరువలేదు. స్థానికత భావన వెంకటాపురం, వాజేడు మండలాలలో నాటితే మిగిలిన రెండు పార్టీలకు ప్రజలు మొండిచేయి చూపిస్తారు. రెండుసార్లు పోటీ చేసి ఓటమి పాలైన తెల్లం వెంకట్రావు కూడా ఈసారి ఎలాగైనా గెలవాలని శబదం చేసినట్లుగా ప్రచారం కొనసాగిస్తున్నారు. ఒక విధంగా ఈయనకు ప్రజల్లో సానుభూతి ఉందని చెప్పాలి. ఆ సానుభూతిని ఓటుగా మార్చుకోగలిగితే విజయం ఈయనను వరిస్తుంది. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న పొదెం వీరయ్య మరోసారి సీటు చేజిక్కించుకోవాలని పూనుకొని కూర్చున్నారు. ఈ మధ్యకాలంలో ఆయన చేస్తున్న పనులు అందర్నీ ఆకర్షింప చేస్తున్నాయి. రాష్ట్రం మొత్తం ఆయనను చూసేలా సీఎంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విధంగా మునుపటి కంటే ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో గెలుపు కష్టతరంగా మారుతుంది. ఏదేమైనాప్పటికీ భద్రాచలం నియోజకవర్గం ఎన్నికలు ప్రజల్లో ఆసక్తిని నింపుతున్నాయి. నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల గెలుపు కష్టంగా మారినప్పటికీ భద్రాద్రి ఓటర్లు ఎవరికి పట్టం కడతారొనన్న విషయం ఉత్కంఠాన్ని నింపుతుంది. కిరీటాన్ని ధరించేది ఎవరో తెలియాలంటే ఎన్నికల వరకు వేచి చూడాలి